19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 15 మే 2025 పేజీలు : 8

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కలిసిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి



**చురకలు విలేఖరి, కరీంనగర్ టౌన్, మే, 14 :** ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ వి.గంగాధర్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో విశిష్ట అనుభవం కలిగిన విద్యావేత్త మరియు విద్యా రంగానికి ప్రశంసనీయమైన సేవలను అందించిన వారు ఇంటర్మీడియట్ విద్యా చరిత్రలో ఎన్నో చారిత్రాత్మక విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. బోర్డ్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడే పలు కార్యక్రమాలకు చేయూతనిస్తామని మరియు బోర్డు వారి నియమ నిబంధనలను చక్కగా అమలుపరచి కరీంనగర్ జిల్లా ఖ్యాతిని రెట్టింపు చేస్తామని తెలిపారు హామీ ఇచ్చారు.వారి వెంట పలు శాఖల ప్రిన్సిపాల్స్ & సిబ్బంది ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిది

# పారదర్శక పాలన

- అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- అర్హులకు రేషన్ కార్డులు అందిస్తామని ఎవరు అనుకోలేదు
- మామిడి మార్కెట్లో కామన్ యాక్షన్ పాయింట్ ఏర్పాటేయాలి
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 14 :** సీఎం రేవంత్రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీటవేస్తుందని, అర్హులకు రేషన్ కార్డులు అందిస్తామని ఎవరు అనుకోలేదని, మామిడి మార్కెట్లో కామన్ యాక్షన్ పాయింట్ ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనం కాంగ్రెస్ప్రభుత్వం మహిళలకు ఉచిత రవాణా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, రేషన్కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ, రూ.21 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. రైతులను రుణవిముక్తులను చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.21 వేల కోట్లతో రుణమాఫీ చేస్తే రాజకీయ పార్టీలు ఈ విషయం మాట్లాడటం లేదని, కేవలం అసత్యప్రచారాలకే పరిమిత కావడం హాస్యస్పదమన్నారు. రైతుల సౌకర్యార్థం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ధాన్యం డబ్బులను 48 గంటల్లోనే చెల్లిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెల్ల రేషన్కార్డుకు ప్రాధాన్యత పెరిగిందని, అర్హతకు

-2లో

## నాణ్యమైన ధాన్యాన్ని

## వేగవంతంగా కొనుగోలు చేయాలి



- కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి
- ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలింపు
- జగిత్యాల కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 14 :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని స్పీడ్ అప్ వేగవంతంగా కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ ఏఎంసీ జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి

-2లో

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

- కరీంనగర్ రూరల్ సిఐ ఏ. నిరంజన్ రెడ్డి



**చురకలు విలేఖరి, కరీంనగర్ రూరల్, మే, 14 :** వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఈమధ్య కాలంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు. సెల్ ఫోన్లో వస్తున్న వివిధ రకాల మెసేజ్ లను గుడ్డిగా నమ్మి తెరవకూడదని సూచించారు.జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ఆలం రూరల్, రూరల్ ఏసిపి శుభం శుక్లా నగ్రాలా ఆదేశాల మేరకు బుధవారం నాడు కొత్తపల్లి మండలం రేకుర్తి లో గల లయోలా కాలేజీ ఆవరణలో దేశ సైన్యం, వివిధ రక్షణ విభాగాల్లో ఉద్యోగాల ఎంపిక కోసం శిక్షణ పొందుతున్న యువకులతో కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాలు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం - దుష్పరిణామాలు అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తమ కష్టార్జితంతో సంపాదించి బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులను తస్కరించేందుకు సైబర్ నేరగాళ్లు పలు రకాల ఎత్తుగడలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అనునిత్యం అప్రమత్తత అవగాహన కలిగి ఉండటాన్ని ఆయుధాంగా మలుచుకోవాలని చెప్పారు. తమ కుటుంబ సభ్యులు లేదా బంధువులు డిజిటల్ అరెస్ట్ అయ్యారంటూ సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని, చట్టపరంగా డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని స్పష్టం చేశారు. వివిధ వర్గాల ప్రజలను మానసికంగా ఒత్తిరికి గురిచేసి డబ్బులను కాజేసేందుకు సైబర్ నేరగాళ్ళు పాల్పడుతున్న చర్యలని గుర్తించాలని చెప్పారు. సెల్ ఫోన్, ఏ టి యం, క్రెడిట్ కార్డులకు సాధారణ పాస్ వర్డ్ లను వినియోగించకూడదని, తమకు మాత్రమే పరిమితం కాబడిన పాస్ వర్డ్ లను ఎంపిక

-2లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

# వేగవంతం చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 14 :** జిల్లాలో ఇదివరకే మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం గృహ నిర్మాణ సంస్థ అధికారులతో, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొదటి దఫా మంజూరైన 2027 ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని అన్నారు. ఈ వారాంతంలోగా అన్ని ఇండ్లకు మార్కింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. 15 రోజుల్లోగా మంజూరైన అన్ని ఇండ్లు బేస్మెంట్ లెవెల్ కు చేరాలని అన్నారు. హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ, మునిసిపల్ అధికారులు సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను ఈనెల 25 లోగా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, డిఆర్డిఓ వేణు మాధవ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 14 :** వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన పాస్టర్ స్వామి దాస్ కుమారుడు జయరాజు అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం మృతి చెందగా వారి కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** గ్రామం, జగిత్యాల మండలం గ్రామం బాలపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు.వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు, ఉండాలని అన్నారు . కొనుగోలు చేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు , రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామా లీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీల్లో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఎస్ఓ, డిఎం, తహసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముఖ్యమంత్రితో సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

**-మంత్రి శ్రీధర్ బాబు.**

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14. మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరం ముక్తేశ్వర వద్ద సరస్వతి పుష్కరాలనుగురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి 5 గంటల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అధికారికంగా పుష్కరాలు ప్రారంభమైతాయని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అలాగే నిర్వహణలో భాగంగా సరస్వతి మాత విగ్రహావిష్కరణ, ఘాట్లు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి గోదావరి హారతిని ప్రారంభించనున్నారని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.బుధవారం రాత్రి సరస్వతి ఘాట్ తదితరు ఏర్పాట్లు పరిశీలించారు అనంతరం 12 కోట్ల రూపాయలతో నిర్మించిన వంద గదుల సత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సరస్వతి ఘాట్ ఆవరణలో కాశి దీక్షిత్ పండితులు, స్థానిక బ్రాహ్మనోత్తముల చేతుల మీదుగా హారతి కార్యక్రమాన్ని రంగ రంగ వైభవంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. 12 సంవత్సరాల తర్వాత సరస్వతి పుష్కరాలు గోదావరి, ప్రాణహిత అంతర్వహిని సరస్వతి త్రివేణి సంగమంలో జరుగుతున్నాయని తెలిపారు. అనేక మంది భక్తులు పక్కనున్న మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, ఆంధ్రప్రదేశ్ ల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. భక్తులు పుణ్య స్థానాలు ఆచరించేందుకు కావలసిన అన్ని సౌకర్యాలు గత నెల నుంచి జిల్లా కలెక్టర్ గారి పర్యవేక్షణలో చేపట్టి పూర్తి చేశారని తెలిపారు. 15వ తేదీ నుంచి ప్రారంభమై 12 రోజులు పాటు కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ యంత్రాంగం అందరూ పూర్తిస్థాయిలో ఎవరికి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్రావు పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా భావించి పనులు పూర్తి చేశామని తెలిపారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆశీస్సులతో సరస్వతి మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని, ఈ మహోన్నత కార్యక్రమం చదువుల తల్లి సరస్వతి అమ్మవారు పుష్కర కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని, ప్రజలు అందరికి పుణ్యం కలగాలని ఆయన తెలిపారు. ఈ మహా యజ్ఞంలో అందరు పాల్గొని పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈవో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...** చేసుకున్నట్లయితే ఎలాంటి మోసాలకు గురవ్వకుండా ఉంటారని తెలిపారు. బ్యాంకు ఖాతాల నుండి సైబర్ నేరగాళ్లు డబ్బులను తస్కరించినట్లయితే వెంటనే 1930 నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఆకర్షణీయమైన ప్రకటనలను గుడ్డిగా నమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని మోసగాళ్లు ఎత్తుగడలతో పన్నాగం పన్నుతున్నారని తెలిపారు.యువత మదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. వివిధ రకాల మత్తులకు బానిసలై యువత చేజేతుల భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కొంతమంది యువత చెడు సహవాసాలతో తాత్కాలిక ఉపశమనం, ఉత్సాహం కోసం మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటై తర్వాత బానిసలుగా మారి జీవితాలను చేజేతుల నాశనం చేసుకుంటున్నారన్నారు. చక్కటి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకొని జీవితాలను ఆశయాలకు అనుగుణంగా తీర్చి దిద్దుకోవాల్సిన సమయంలో చెడు సహవాసాలతో గాడి తప్పడం విచారకరమని పేర్కొన్నారు. తాత్కాలిక ఉపశమనం, ఉత్సాహం కోసం మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను సేవిస్తుండడం వల్ల ఒళ్ళు గుల్లగా మారి జీవచ్ఛవాలుగా మారడం, ఉన్మాదులుగా తయారవుతుండడం ఆందోళన కలిగిస్తున్నారని తెలిపారు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత విద్యాభ్యాసాలతో భావి భారత నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. చెడు సహవాసాలకు దూరంగా ఉండటం వల్లనే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చనే విషయాన్ని యువత గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎస్ ఐ ఎస్ సాంబమూర్తి, శిక్షణ విభాగం ఇన్చార్జి సతీష్ రెడ్డి లతో పాటుగా శిక్షణ పొందుతున్న 200 మంది యువకులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డిది పారదర్శక పాలన

**మొదటి పేజీ తరువాయి...** అనుగుణంగా రేషన్ కార్డులు జారీ చేస్తామని, ప్రభుత్వం అమలు చేసే స్వయం ఉపాధి పథకాల అమలుకు, ఆరోగ్యశ్రీ, సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు కొలబద్ద కానుందన్నారు. అర్హత ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలతో ఎవరికైనా రేషన్ కార్డులు జారీ కాకపోతే తన దృష్టికి తీసుకరావాలన్నారు. రేషన్ కార్డుదారులకు త్వరలోనే సన్నబియ్యంతో పాటు నిత్యావసరాలను అందిస్తామన్నారు. జగిత్యాల మామిడి మార్కెట్లో వేలం నిర్వహిస్తే రైతులకు మేలు జరుగుతుందని భావించి జిల్లా కలెక్టర్కు విన్నవిస్తే, జిల్లా కలెక్టర్ మామిడి మార్కెట్ను సందర్శించి వేలంపాట నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, మార్కెట్లో కామన్ ప్లేస్లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించాల్సి ఉన్న మార్కెటింగ్ శాఖ అధికారుల నిర్లిప్తతతో రైతులునష్టపోతున్నారని, మార్కెటింగ్ ఫీజు 4 శాతం ఉంటే వ్యాపారులు 10 శాతం వసూలు చేస్తున్నారని, ఏదేమిటని ప్రశ్నిస్తే అధికారులు తమకు ఎవరు కూడా ఫిర్యాదు చేయడం లేదన్నారు. మామిడి నాణ్యత ప్రమాణాల కోసం గ్రేడింగ్ పేరిట మరో 10 శాతం అధికంగా వసూళ్లకు పాల్పడుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మార్కెట్లో అవకతవకలను ఆరికట్టేందుకు ఆర్డీవోకు బాధ్యతలు అప్పగించాలన్నారు. మామిడి రైతులు నష్టపోకుండా ఉండాలంటే కమిషన్ 4శాతం, సూట్ 5 శాతానికి మించకూడదని, తక్ పట్టి వెంటనే జారీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, కల్లెపెల్లి దుర్గయ్య, గాజెంగి నందయ్య, జున్ను రాజేందర్, రమేష్ రావు, చాంద్ పాష, గుండ మధు, రమేష్ బాబు, మహేష్, మహిపాల్, సింగరావు, మొగిలి రఘువీర్, హరీష్, లైశెట్టి విజయ్, శీలం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు

# పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు

## సీఐ నిరంజన్ రెడ్డి

**చురకలు విలేఖరి, కరీంనగర్, మే, 14 :** ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏ. నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అన్నారు.బుధవారం రోజున అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ గారి ఆదేశానుసారం, ఏ. నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ పి. లక్ష్మా రెడ్డి లు ఇసుక అక్రమ రవాణా- చట్టపరమైన చర్యలు అంశంపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు. అనుమతి లేకుండా ఇసుకను



అక్రమంగా రవాణా చేసే వారికి సంబంధించిన వివరాలను గత 10 సంవత్సరాల క్రితం నుండి పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. అనుమతి లేని ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారి నుండి కొనుగోలు చేసి ఇల్లు నిర్మిస్తున్న యజమానులు, బిల్డర్లపై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వం కోట్లాది రూపాయలను నష్టపోతున్నదని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, భవిష్యత్తు తరాలకు తాగునీరు లభించని దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటం సరైనది కాదని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన కేసులు నమోదు అయినట్లయితే ట్రాక్టర్లు, టిప్పర్లు లారీల లాంటి వాహనాలు సీజ్ కావడంతో పాటు యజమానులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి సంవత్సరాల తరబడి కేసులపై తిరుగుతూ ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారి పిల్లలపై కేసుల ప్రభావం పడుతుందని, ఈ ప్రభావంతో తమ పిల్లలు చెడు నడత నడిచే ప్రమాదం ఉందని ఇసుక అక్రమ రవాణాదారులు గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని గ్రామస్థులతో పాటు పాటుగా గతంలో కేసులు నమోదైన యజమానులు, పాల్గొన్నారు. ఆ తరువాత గతంలో ట్రాక్ట ర్స్ లలో ఇసుక అక్రమ రవాణా చేసి కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన చేగుర్తి మరియు దుర్శేడ్ గ్రామస్తులు తొమ్మిది మందిని కరీంనగర్ రూరల్ మండల్ తహసీల్దార్ హాజరు పరిచి ఇక ముందు ఎలాంటి అక్రమ రవాణా చేపట్టకుండా ముందస్తుగా లక్ష రూపాయల పూచికత్తు పై బైండ్ ఓవర్ చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# నీటి సమస్య తీర్చిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**-అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రజల కృజ్ఞతలు**



**జగిత్యాల ప్రతినిధి మే 14 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని హనుమాన్ వాడలో నీటి సమస్య ఉండగా కాలనీ వాసులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన విప్ లక్ష్మణ్ కుమార్ బుధవారం బోర్ వేయించి మోటార్ పిట్ చేయించి నీటి సమస్యను తీర్చారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్కు సహకరించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ కు ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేని శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగ శ్రీనివాస్, నక్క శంకర్, పొనకంటి కైలాసం, నగునూరి వెంకన్న ,సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షులు కుంట మహేష్, దూద తిరుపతి, విలసాగరపు లక్ష్మీపతి, జక్కుల లచ్చన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జాయింట్ కమాండ్ ఆఫీసర్గా మెట్పల్లి వాసి



**చురకలు ప్రతినిధి,మెటుపల్లి , మే 14 :** పట్టణానికి చెందిన ఆకుల లక్ష్మీ-నర్సయ్య దంపతుల పెద్ద కుమారుడు అయిన ఆకుల ఆనంద్ 2005 వ సంవత్సరంలో ఆర్మీలో చేరి గత 20 సంవత్సరాలలో అంబలా,ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్, ఝాన్సీ,హర్యానా, చండీగఢ్, లేహ్, లద్దాక్,ఝాన్సీలో వివిధ హోదాలలో పనిచేసి ఈరోజు ఝాన్సీ ఆర్మీ కంటోన్మెంట్ జూనియర్ కమాండ్ ఆఫీసర్గా పదోన్నతి పొందారు . ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు కుటుంబసభ్యులు ఎంతో సంతోషపడ్డారు .అంతేగాక మన ప్రాంత వాసి ఆర్మీలో ఉన్నత స్థానం పొందటం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు.ఒక సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి కష్టపడి ఈ స్థాయికి రావడం ఎంతో గొప్ప విషయమని ఇలాంటి వారిని చూసి స్థానిక యువకులు ఆదర్శంగా తీసుకుని దేశసేవకు ముందుకు రావాలని పలువురు పిలుపునిచ్చారు.ఇక వీరి కుటుంబ విషయానికి వస్తే తల్లిదండ్రులు ఆకుల లక్ష్మీ-నర్సయ్య మామూలు రైతులు నిరక్షరాస్యులు అయినప్పటికీ వారి సంతానాన్ని ఎంతో కష్టపడి చదివించారు.వీరి కూతురు ఆకుల మంజుల గవర్నమెంట్ టీచర్గా,పెద్ద కుమారుడు ఆనంద్ ఆర్మీ ఆఫీసర్,చిన్న కుమారుడు ఆకుల ప్రవీణ్ అడ్వకేట్ పనిచేస్తున్నారు. కష్టపడి పిల్లలను ఈ స్థాయికి తీసుకువచ్చిన వారి తల్లిదండ్రులను పలువురు అభినందించారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**-సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన హమాలి వర్కర్లు**



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 14** : స్వాతంత్రం నాకు పూర్వం బ్రిటిష్ పాలకులతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో అధికారం లోకి వచ్చిన బిజెపి మోదీ ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా విభజించి కార్పోరేట్ సంస్థల యజమానులకు అనుకూలంగా మార్చటాన్ని వ్యతిరేకిస్తూ భారతదేశంలోని జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 20 తారీకు లో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అసంఘటిత రంగంలోని సివిల్ సప్లై హమాలీ గోదాం హమాలి వ్యవసాయ మార్కెట్ హమాలి బజార్ హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపు నిచ్చారు. బుధవారం కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ కేంద్రంలోని సివిల్ సప్లై బియ్యం గోదాముల వద్ద హమాలీ కార్మికులచే దేశ వ్యాప్త సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండు సార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోడీ అంబానీ, ఆదానీ లాంటి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే విధానాన్ని పార్లమెంట్లో అమలు చేయకుండా కార్మిక సంఘాలు నిరోధిస్తున్నాయని,ఈ చట్టాలు అమల్లోకి వస్తే 8 గంటలకు బదులు 12 గంటలు పని చేయాలని సామాజిక భద్రత లేకుండా పోతుందని వేతనాలు పెంచకుండా సమ్మెలు నివారించడానికి యజమానులకు ఉపయోగపడుతుందన్నారు. దేశంలోని ఉద్యోగ కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నందున వెంటనే ఈ నాలుగు లేబర్కోడులు రద్దు చేయాలని కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని దేశవాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, నరసయ్య, ఇస్తారు రాజు, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన





**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 14 :** మల్లాపూర్ మండలంలోని కొత్త దామరాజు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి నిర్మాణ పనులను చేపట్టాలని తెలిపారు. అలాగే సంగం శ్రీరాంపూర్ గ్రామంలో రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అంతడుపుల నరసయ్య, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, నల్ల బాపు రెడ్డి, నారాయణరెడ్డి, మల్లయ్య, కమలాకర్, సోమయ్య, లాక్ పతి రెడ్డి, అనిల్, ఆనంద్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు టిహెచ్ఆర్ పంపిణీ



**జగిత్యాల ప్రతినిధి మే 14 :** అంగన్వాడీ స్కూల్లకు వేసవి సెలవులు ఉన్నందున పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు బుధవారం టెక్ హోమ్ రేషన్ పంపిణీ చేశారు.జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ 1 సూపర్ వైజర్ కవితారాణి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహనా కల్పించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అంగన్వాడీ స్కూల్లకు ఈసారి ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిన దృష్ట్యా పిల్లలు, గర్భిణీలు, బాలింతలు,ప్రీ స్కూల్ పిల్లలకు సూపర్ వైజర్ కవితారాణి బియ్యం, పప్పులు, గుడ్లు,నూనె, బాలామృతం, పాలు ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు ఎత్తులు, బరువులు చూసి, ఇమ్యూనైజేషన్ సందర్భంగా వైద్య సిబ్బంది పిల్లలకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాదేశి శిరీష, ఆశా కార్యకర్త మంజుల, అంగన్వాడీ టీచర్ అరుణ, బాలింతలు, గర్భిణీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,మే 14 :** పట్టణంలోని ప్రెస్ క్లబ్లో నూతనంగా ఎన్నికైనటువంటి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్,గౌరవ అధ్యక్షులు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు కుతుబ్ బంటు పేట నాయకులు బొల్లుమల్ల నవీన్, సుమన్, మగిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 14 :** మెట్ పల్లి మండలం ఆత్మకూరు గ్రామ పరిధిలోని పాటిమీద తాండలో గ్రామప్రజల కోసం సురభి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక భాజపా నాయకులతో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ నూతనంగా మినరల్ వాటర్ ఫ్లాట్ ను ప్రారంభించారు. ఈ మేరకు అడగగానే వారి సొంత నిధులతో ఫౌండేషన్ ద్వారా ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన సురభి నవీన్ కుమార్ కు గిరిజన తాండవాసులు ధన్యవాదాలు తెలిపారు.వారితో మండలాధ్యక్షుల కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి,నాయకులు బోగ గంగాధర్,మాజీ సర్పంచ్ ఇల్లెందుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మారంపల్లి శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ మంక్తు నాయక్,విడిసి చైర్మన్ బానవత్ దర్శి నాయక్,వైస్ చైర్మన్ గణేష్ నాయక్,బూత్ అధ్యక్షులు హ్యాపావత్ రాజు,బానవత్ దేశాయి,నాయకులు మెడిచెల్మెల రవి, కాటిపల్లి సురేష్ రెడ్డి,కుంట సాయిరెడ్డి మొండి మహేష్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని ఐబి చౌరస్తా నుంచి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్ అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా గదుల నిర్మాణానికి బుధవారం రోజున స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... ఐబీ చౌరస్తా నుంచి గట్టపెల్లి రోడ్డు వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమాలతో పాటు నూతన రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నాం అని అన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కొత్త గదుల నిర్మాణం పూర్తయిన తర్వాతనే ముందున్న దుకాణాలను కూల్చివేయాలని అన్నారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ను సూచించారు.. సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను. విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, నాయకులు సాయిరి మహేందర్, అబ్బాయి గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, రఫీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మస్జిదే అంజదియా నూతన అధ్యక్షుడిగా అంజాద్ ఖాన్ ఎన్నిక

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మే 14 :** నగరంలోని కలెక్టరేట్ ఎదుట గల మస్జిదే అంజదియా కమిటీ నూతన అధ్యక్షుడిగా ముకరంపురకు చెందిన యువ నాయకుడు, ఎంఐఎం పార్టీ 52వ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం రాత్రి జరిగిన మస్జిద్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో, మస్జిద్ ముసల్లీలు, ముకరంపుర వాసుల ఏకాభిప్రాయంతో అంజాద్ ఖాన్ ను నూతన మస్జిద్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఎన్నికల అధికారులు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అంజాద్ ఖాన్ కు ధ్రువీకరణ పత్రం అందజేశారు అనంతరం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజాద్ ఖాన్ మాట్లాడుతూ అందరితో కలిసికట్టుగా ఉండి మస్జిదును మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తిచేసేట్లు చొరవ తీసుకుంటానని అందరి



సహకారంతో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ అధ్యక్షుడు నసీముద్దీన్ కు, మస్జిద్ ముసల్లీలకు, ముకరంపుర వాసులందరికీ, అంజాద్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.

# అలుగునూర్ సి.ఓ.ఇ.ని బాలురకే కేటాయించాలి

**-జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన:టి.జి.పి.ఏ రాష్ట్ర కమిటి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 14 :** తిమ్మాపూర్ మండలం అలుగునూర్ సి ఓ ఇ బాల, బాలికల ఉమ్మడి గురుకుల పాఠశాల/కళాశాల గా 2007 లో ఏర్పడి నేటికి అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఈ కళాశాల బాలురు, బాలికలకు వేర్వేరు క్యాంపస్‌లను ఏర్పాటు చేసే కార్యాచరణలో భాగంగా బాలురకు ఉత్తర జోన్‌లో సిఓఇ లేకుండా పోతుందని సి ఓ ఇ ప్రస్తుతం ఉన్న ఉమ్మడి సిఓఇని బాలురకు కేటాయించాలి అని, ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసోకెళ్లాలని కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేసి అట్టి సమస్యపై వివరించగా సానుకూలంగా స్పందించి ప్రభుత్వం చేస్తుంది. తీసుకు వెళ్లి అట్టి సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దార మధు, రాష్ట్ర విజ్ఞం ఫండ్ వింగ్ కన్వీనర్ కన్నూరి శ్రీశైలం, సిరిసిల్ల జిల్లా ఇంచార్జి నగునూరి చందు, పేరెంట్స్ కాశిపేట శ్రీకాంత్, సంపత్ పాఠశాల మరియు కళాశాల సి ఓ ఇ తల్లితండ్రులు పాల్గొన్నారు.

# కురిసిన భారీ వర్షం... తడిసిన వరి ధాన్యం...

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** కమాన్ పూర్ మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కొరియడంతో వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి. రైతులు ఆరుగాలం కష్టపడి వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వేయగా ప్రకృతి వికటించి భారీ వర్షం కురిసింది. కమాన్పూర్ మండలంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం వారు మరియు ఐకెపి వారు వరి కొనుగోలు కేంద్రాలను కమాన్ పూర్,గుండారం,జూలపల్లి,ములకల పల్లి,పేరపల్లి,రొంపికుంట,నాగారం, గొల్లపల్లి తోపాటు, వ్యవసాయ సహకార పరపతి సంఘం వారు ఉమ్మడి కమాన్ పూర్ మండలంలోని నాగారం, గుండారం,కల్వచర్ల,సుందిళ్ల, చందనాపూర్,నాగ పల్లి ,పెంచికలపేట, తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఆయా గ్రామాల్లో భారీ వర్షం కురిసింది.రైతులు ఆందోళన చెంద కండి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం. సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు. భారీ వర్షం వల్ల వరి ధాన్యం తడిసిపోయిందని దాని కొనే బాధ్యత



మా కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితంగానే కమాన్ పూర్ వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. త్వరితగతిన పూర్తిస్థాయిలో వరి కొనుగోలు చేయడం జరుగుతుందని వర్షం వల్ల తడిసిన ధాన్యంతో దిగాలు చెందాల్సిన అవసరం లేదని భాస్కర రావు అన్నారు.

## వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 14 :** వెల్గటూర్ మండలం వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ శంకరయ్య కుమారుడు అల్లం అనిల్ కుమార్ రశ్మిత వివాహం నిర్మల్ జిల్లా రంగంపేటలో బుధవారం జరుగగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## పబ్లిసిటీ కోసమే డ్రామాలాడుతున్న బీజేపీ నేతలు

**-ఘాటుగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మామిండ్ల కిషన్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 14 :** ఇసుక సమస్యపై బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అగ్రహారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మామిండ్ల కిషన్ తీవ్రంగా మండిపడ్డారు. "ఇది రాజకీయ లబ్ధికోసం చేసే డ్రామా తప్ప, ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో చేసిన పోరాటం కాదు," అని ఆయన విమర్శించారు.ఇసుక సరఫరాలో తలెత్తిన కొన్ని సాంకేతిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటోంది. అధికార యంత్రాంగంతో సమన్వయం పెంచుతూ ప్రభుత్వం పని చేస్తోంది. కానీ బీజేపీ నాయకులు ప్రజల్లో అపోహలు కలిగిస్తూ మీడియా ప్రెస్ మీట్లు పెట్టడమే పనిగా పెట్టుకున్నారు," అని మామిండ్ల కిషన్ విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులకు నిధులు తెచ్చే స్థాయి లో స్థానిక బిజెపి నాయకులు లేరని ఆయన విమర్శించారు.ఇతరులపై ఆరోపణలు చేయడం కాదు తామేం చేస్తున్నామనేది ప్రజలకు చెప్పాలి," అని ఆయన డిమాండ్ చేశారు.పబ్లిసిటీ కోసం మాటలు మానుకొని బీజేపీకి ప్రజల శ్రేయస్సుకోసం పని చేయండి విమర్శలు చేయడం సులువు, కానీ ప్రజలకు అందుబాటులో ఉండి ఇసుక తేవడం వంటి పనులు చేయాలంటే కష్టం.త్వరలోనే ఇసుక సమస్య పరిష్కారమవుతుందని. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని" మామిండ్ల కిషన్ పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముక్కట్రావుపేట గ్రామానికి చెందిన పాస్టర్ స్వామి దాస్ కుమారుడు జయరాజ్ అనారోగ్యం తో మృతిచెందగా బుధవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. జయరాజ్ మృతికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అలాగే కిషన్ రావుపేట గ్రామానికి చెందిన మొకనపెల్లి రాజమ్మ కుమారుడు శ్రీనివాస్ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొప్పుల తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి గణపతి నవగ్రహ ప్రతిష్ట

**-ముస్తాబైన దేవాలయం**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోనీ ప్రశాంత్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గణపతి నవగ్రహాలు శ్రీరామచంద్ర స్వామి ఉత్సవమూర్తుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఈనెల 17 నుండి 19వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. నూతనంగా నిర్మించిన ఈ ఆలయాన్ని పూర్తిగా ముస్తాబు చేశారు. ఇందులో అభయాంజనేయ స్వామి మరియు గణపతి నవగ్రహాలు ఆరడుగుల శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం శ్రీ రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ఈనెల 19న నిర్వహించడం జరుగు తుందని స్పష్టం చేశారు. ఈనెల 17న శనివారం రోజు గణపతి పూజ పుణ్య హవచనము, రుత్విక్ మరణము పంచగవ్య మేళన ప్రాశనము కంకణ ధారణము అఖండ దీపారాధన అంకురార్పణము మాతృక వాస్తు యోగిని నవగ్రహ సర్వతోభద్ర మండల స్థాపనము నిర్వహించ బడును.అదే రోజు స్థాపిత దేవత హవనములు జలాధివాసము పూజా హారతి నిర్వహిం చబడును.18న ఆవాహిక మంటప పూజ అలాగే దంపతులచే విగ్రహాల పైన పాలు నీళ్లు పోయడం జరుగు తుందని తెలిపారు. దంపతులచే సామూహిక హవనము నవగ్రహ శ్రీరామ హనుమాన్ లక్ష్మీ హరణము ప్రసాద వినియోగం నిర్వహించబడును.19న దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించడం జరుగుతుంది.అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని ఈ కార్యక్రమాన్ని కాసుల చంద్రశేఖర శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించబడును. కావున భక్తులు భారీ ఎత్తున హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఆర్&ఆర్ సైట్ వరదనీరుతో బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం

**-బ్రిడ్జిని,డ్రైన్‌ను నిర్మించండి**
**-మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పల్లె ప్రతిమ-పీవీరావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** ఆర్ఆండ్ఆర్ సైట్ వరద నీరుతో బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం/ పంటలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావుకు బుధవారం రత్నాపూర్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పల్లె ప్రతిమ-పీవీరావు వినతి పత్రం అందించారు. ఆర్జీ-3 డివిజన్ రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో సింగరేణి సంస్థ లద్నాపూర్ భూనిర్వా సితుల కొరకు ఆర్ఆండ్ఆర్ సైట్ ఏర్పాటు చేసారు.పాత ఆర్అండ్ఆర్ సైట్లో 660 ప్లాట్లు, కొత్త ఆర్అండ్ఆర్ సైట్లో 600 ప్లాట్లు(ఇండ్ల స్థలాలు) ఇచ్చారని ఆమె తెలిపారు.ఈ గృహలకు సంబంధించిన వృదా నీటితో పాటు, రామగిరి ఖిల్లా నుండి వచ్చే పరదనీరు, సెంటినరికాలనీ సిటూ, రాంనగర్ ప్రాంతంలోని గృహల/క్వార్టర్ల నీరు రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతంలోకి చేరుతుంది. దీని కోసం సింగరేణి రూ.88 లక్షలతో సుమారు 0.22 గుంటల భూసేకరణ చేసి 650 మీటర్ల పొడుగు 12 మీటర్ల వెడల్పుతో మట్టి కాలువ తవ్వుతుంది. ఈ కాలువ ప్రభుత్వ పాఠశాల వరకు నిర్మిస్తున్నారు. ఈ నీరంతా ఓకేసారి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల - ఎంఈవో కార్యాలయం మధ్య నుండి రత్నాపూర్ రహదారి పాత(ఓల్డ్) బ్రిడ్జి కింద నుండి పోతుంది. గత 40 సంవత్సరాల క్రితం బండరాయితో కట్టిన ఈ బ్రిడ్జి ఓకేసారి వచ్చే వరదనీరు, మురికి నీరు వేగంకు కూలిపోయే పరిస్థితి ఉంది. అదే విధంగా ఈ బ్రిడ్జి నుండి సుమారు 1 కిలోమీటర్ వరకు ఉన్న వాగులోకి ఈ నీరు చేరుతే, పోలాలు కోట్టుకుపోయే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వరదనీరుకు కూలిపోయే బ్రిడ్జిను తిరిగి నిర్మించడంతో పాటు/ వాగును వెడల్పు చేసి, సిమెంట్ డ్రైనేజీ నిర్మించాలనీ ఆమె కోరారు.

# ఫారెస్ట్ పార్క్‌ని ప్రారంభించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 14 :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ సమీపంలోని అర్బన్ ఫారెస్ట్ పార్క్ ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ రాధిక జైస్వాల్ బుధవారం సందర్శించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి .శ్రీహరి ప్రసాద్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో సందర్శకుల కోసం ఏర్పాటు చేసినటువంటి సదుపాయాలను వివరించారు.న్యాయమూర్తి ప్రకృతి సిద్ధంగా ఏర్పడినటువంటి ఈ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ప్రజల సందర్శనకు చాలా బాగుందని ప్రశంసించారు.అక్కడ ఫారెస్ట్ అధికారులతో సమావేశమైన రాధిక జైస్వాల్ ఫారెస్ట్‌లో పండ్లు మోదుగు వంటి ఇతర అటవీ ఉత్పత్తుల నిచ్చేటువంటి చెట్లను పెంచడం ద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణ,జీవ వైవిధ్యాన్ని కాపాడవచ్చు అని తెలిపారు. గిరిజనులకు అటవీ హక్కుల చట్టాలను తెలియజేయడంతో పాటుగా వారికి జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కేంద్రంలో లభించే అటు వంటి ఉచిత న్యాయ సదుపాయాన్ని వినియోగించు కునేటట్టుగా అటవీ శాఖ అధికారులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక తో పాటుగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి.శ్రీహరి ప్రసాద్ గారు, ఇతర ఫారెస్ట్ అధికారులు లోక్ అదాలత్ మెంబర్లు చింతోజు భాస్కర్, ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**చురకలు విలేఖరి వీణవంక మే 14 :** ఈ నెల 20 తేదీన న వీణవంక మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తాము సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిఐటియు మండల సమన్వయ కమిటీ సమావేశం అయ్యారు. ఈ నెల 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. ఈ నెల 20 తేదీన స్థానిక బస్టాండ్ చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున కార్మిక వర్గ నిరసన ర్యాలీ,మండల కార్మిక వర్గం రైతాంగం ప్రజలు ఈ సమ్మెలో భాగస్వాములై కేంద్ర ప్రభుత్వ యొక్క కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా ప్రతిఘటించాలని కోరారు.మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూల చేస్తున్నది. రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటిని తుంగలో తొక్కుతున్నారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మార్చడం, స్కీం వర్కర్స్ ని కార్మికులుగా గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడలు రూపొందించారు. ఈజీ ఆఫ్ దూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల సమ్మె హక్కును నిర్వీర్యం, సమ్మె చేయలేని పరిస్థితులను కోడుల ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అందుకే ఈ నాలుగు లేబర్ కోడులను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరం అని అన్నారు.విజయవంతం చేయాలని




కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవియాదవ్, యార రమేష్,నాకీర్త ఓదెలు,కొలుపుల కుమార్,మేడుదుల నాగరాజు,కొలుపుల రాజేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి గుడికి విరాళం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని గుంటూరు పల్లె ప్రశాంత్ నగర్లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి మరియు గణపతి, నవగ్రహాలు, అలాగే శ్రీ రామచంద్రస్వామి వారి ఉత్సవ మూర్తుల విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి విరాళం బుధవారం అందజేశారు. స్వయంగా ఆగ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గుడి దగ్గరికి వెళ్లి Rs.10564/-(పది వేల ఐదు వందల అరువై నాలుగు) రూపాయల నగదును కమిటీ సభ్యలకు అందజేశారు. గ్రామ ఆంజనేయ కమిటీ సభ్యులు విరాళం కోసం ఫోన్ చేసిన వెంటనే స్పందించి వెంకటస్వామి గుడి దగ్గరికి వచ్చి విరాళం అందజేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు తెలియజేసారు.ముందు ముందు ఏ కార్యక్రమాలు చేసినా సుందరం ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుందని సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఈ సందర్భంగా తెలియజేసారు.ఈకార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త నాయిని గంగాధర్ తో పాటు కిషన్ రావ్, రామకృష్ణ, వెంకటేశ్వర్ రావ్, సత్తిబాబు, శ్రీనివాస్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక గొప్ప నిర్ణయం ఇద్దరికి చూపును ఇస్తుంది

**-మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** రామగిరి మండలం సెంటినరి కాలనీ లో నివాసం ఉంటున్న వేముల జయలక్ష్మి రవిశంకర్ ల కుమారుడు వసంత కుమార్ మరణించగా పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులంతా కలిసి తీసుకొన్న ఒక గొప్ప నిర్ణయం తమ కుమారుడు వసంత కుమార్ కళ్ళు దానం చేయాలనే ఆలోచన వచ్చిన వెంటనే లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి తెలుపక వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి సహకారంతో టెక్నీషియన్ పిలిపించి కళ్ళను సేకరించి ఇద్దరు అంధులకు చూపునివ్వడానికి కారణమయ్యారని,ఈరోజు సదాశయ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదాన సంస్కరణ సభ ఏర్పాటు చేసి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి, నేత్ర దానం నుంచి అవగాహన కల్పిస్తూ, కుటుంబ సభ్యులకు తెలిపి నేత్రదాన ప్రశంస పత్రం, జ్ఞాపికను మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,సదాశయ ఫౌండేషన్ సభ్యులు నూక రమేష్, సమ్మయ్య అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధువులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట మే 14 :** రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని బుధవారం ఇల్లంతకుంట మండలములోని పెద్ద లింగాపూర్ గ్రామంలో గల రైతువేదిక నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని



వివరించారు. అలాగే ముఖ్యఅతిధిగా వచ్చిన జిల్లా ఉద్యానశాఖ అధికారి లత మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు యాజమాన్య పద్ధతులు,కూరగాయలు పూల సాగు సబ్సిడీ వివరాలు గురించి వివరించడం జరిగింది.రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు.అలాగే రాబోవునెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.వ్యవసాయ కళాశాల వారునేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, మట్టి పరీక్షలు- ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది.పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే పైన తెలిపిన అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన అధికారిని లత బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల,జిల్లెల్ల, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి . మాధవి,డాక్టర్ టిఅరుణ్ బాబు,మండల వ్యవసాయ అధికారి శ్రీ.సురేష్, ఉద్యాన శాఖ అధికారి గోవర్ధన్, వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోతి, వి. అర్చన, రవళి,కె.అర్చన,లలిత, గంగ,అభిషేక్ ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

### అందాల పోటీలు ప్రారంభించడం కాదు...

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

**-సన్న వడ్లు,మక్క కొనుగోలు చేయండి**

**-అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు**

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

చురకలు విలేఖరి హుజురాబాద్ మే 14 : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలను ప్రారంభించడం మానుకొని రైతుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే



పాడి కౌశిక్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం ఇల్లందకుంట మండలం కనపర్తి గ్రామంలో అకాల వర్షం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఎన్నికల సందర్భంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన అన్నారు.రైతులు పూర్తిస్థాయిలో కోతలు జరిగినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతుల కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి బోగస్ మాటలు చెప్పారని అన్నారు. రైతులు పండించిన పంటలకు బోనస్ ఇవ్వడం పక్కన పెడితే కనీసం కొనుగోలు చేసే దుస్థితి కూడా లేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వానికి నష్టం వచ్చిన పరవాలేదని కెసిఆర్ ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు.అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలలో ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు.అకాల వర్షాలతో ధాన్యం మొత్తం తడిసి రైతన్నలు ఏడుస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అకాల వర్షాలతో తెలిసిన ధాన్యాన్ని రైతులు రోడ్లపైనే ఆరబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వీరి వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

# గోరక్షకుల ముసుగులో చట్టాన్ని అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోండి

**-సర్టిఫైడ్ జంతువులను మాత్రమే వారసంతల్లోకి అనుమతించేట్లు చూడాలి**

**-జిల్లా కలెక్టర్‌కు, పోలీసు కమిషనర్‌కు.. ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి**



చురకలు విలేఖరి,కరీంనగర్, **మే14 :** గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని,కావాలని దాష్టీకాన్ని ప్రదర్శించే వారిపై..చర్యలు తీసుకోవాలని.. ఈదుల్ అజ్హా బక్రీద్ పండుగ నిర్వహణకై సహకరించాలని, ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, జిల్లా పోలీసు కమిషనర్ గౌష్ ఆలంను బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ బక్రీద్ లో ఖుర్బానీ ఇచ్చే జంతువుల్లో ఆవులు, చిన్న దూడలు, జింకల వంటివి లేకుండా జాగ్రత్తలు వహించాలని.. ఆరోగ్య కరమైన జంతువులు ఉండేట్లు, ఖచ్చితంగా పశువుల డాక్టర్ ధ్రువీకరించిన సర్టిఫికెట్ ఉండేట్లు చూసుకోవాలని, చట్ట పరిధిలో ఉంటూ పండుగ జరుపుకోవాలని, చట్టాన్ని అతిక్రమించే పనులు చేయొద్దని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. జంతువులు రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు ఆపితే వారికి సహకరించాలని, గోరక్షకుల ముసుగులో దుండగులు ఆపినచో తక్షణమే 100కు కాల్ చేయాలని, సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీకి విజ్ఞప్తి చేశారు. ముస్లింల పరంగా తాము ప్రభుత్వానికి, పోలీసులకు ఎల్లవేళలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కానీ గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లో తీసుకొని సోషల్ మీడియాలో అభూత కల్పనలతో కల్పితాలు సృష్టించి, గొడవలకు కారణమయ్యే వారిపై, ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టే మూకల కదలికలపై నిఘా పెట్టి, నియంత్రించాలని, గోరక్షకుల ముసుగులో అనవసరంగా రాద్ధాంతం చేస్తే వారికి తమ వైపు నుండి గట్టి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.గత సంవత్సరం కూడా గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని, వాహనాలు తనిఖీ చేపట్టారని వీరికి వాహనాలను తనిఖీ చేసే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఎవరికైనా ఎలాంటి అభ్యంతరం ఉన్నచో పోలీసులను సహాయం కోరి వారికి నివేదించాలి కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టాలని ప్రయత్నిస్తే, అనవసరంగా దాడులకు పాల్పడితే, అల్లరి మూకలకు గుణపాఠం తప్పదని చెప్పారు.

## వడ్ల కుప్పను ఢీకొని వ్యక్తి మృతి

**-మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 14 :** గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరోకరు తీవ్రంగా గాయపడ్డారు,స్థానికుల కథనం ప్రకారం వివరాల ఇలా ఉన్నాయి. షేక్ ఖలీల్(40), బాలసంతల శేఖర్ లిద్దరు బైక్‌పై లింగన్నపేట నుంచి మల్లారెడ్డి పేటకు వస్తున్నారు.గ్రామ శివారులో రోడ్డుపై ఉన్న వడ్ల కుప్పను ప్రమాదవశత్తూ ఢీకొని కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఖలీల్ అక్కడికక్కడే మృతి చెందగా శేఖర్ తీవ్రంగా గాయపడగా వెంటనే గ్రామస్తులు కుటుంబ సభ్యులు సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## యువతి బలవన్మరణం

**-గ్రామంలో విషాదం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 14 :** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ముద్ర కోల అంజలి (18) అనే యువతి ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని భలవన్మరనం చెందింది స్థానికుల కథనం ప్రకారం వివరాల ఇలా ఉన్నాయి.ముద్రకోల శంకర్ నాగమణి దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు, చిన్న కుమార్తె అంజలికి ఫిట్స్ వ్యాధి ఉండడంతో రోజుకు రెండు మూడు సార్లు ఫిట్స్ వచ్చేది, తల్లిదండ్రులు మెరుగైన వైద్యం కోసం అనేక డబ్బులు ఖర్చు చేసి హాస్పిటల్ల చుట్టూ తిప్పిన ప్రయోజనం దక్కలేదు, నిరుపేద కుటుంబానికి చెందిన అంజలి తల్లిదండ్రులు హాస్పిటల్ తీసుకెళ్ళందుకు డబ్బులు లేక బాధపడడంతో,విషయాన్ని గమనించిన అంజలి తన వల్ల తల్లిదండ్రులు ఇబ్బంది పడవద్దని ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బుధవారం ఉదయం గదిలోకి వెళ్లిన అంజలి ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో తన అన్న మల్లికార్జున్ కొద్దిసేపటికి తలుపులు తెరిచి చూడగా తన చెల్లి ఆగదిలో విగిత జీవిగా ఫ్యానుకు ఉరివేసుకొని ఉండడంతో ఆయన ఆది చూసి బోరుణ విలపించాడు, అంజలి మరణంతో కుటుంబంలో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి, పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తూ పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పురుగుల మందు సేవించి యువకుడు మృతి



**చురకలు విలేఖరి వీణవంక మే14 :** వీణవంక మండల కేంద్రానికి చెందిన రేపాల ప్రశాంత్ (27)ఈ నెల మే 12తేదీన రాత్రి సమయంలో పురుగుమందు సేవించగా కుటుంబ సభ్యులు ఆసుపత్రి కి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మే 14 ఉదయం సుమారు 5:20 గంటలకు మృతిచెందాడు. ప్రశాంత్ వృత్తి రీత్య కార్ డ్రైవర్‌గా పని చేస్తుండేవారు. ఆర్థిక సమస్యలు, అప్పులు వంటి కారణాలతో తాగుడికి బానిస అయ్యి మానసికంగా ఒత్తిడికి గురై పురుగుమందు సేవించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వీణవంక ట్రైనీ ఎస్ఐ సాయి కృష్ణ తెలిపారు.

## సెక్టర్ 3 సింగరేణి హై స్కూల్‌లో సిబిఎస్ఇ అడ్మిషన్లు ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ 14 :** సెక్టర్ 3 సింగరేణి హై స్కూల్ 8 ఇంక్లైన్ కాలనీ నందు 2025 26 విద్యా సంవత్సరానికి గాను నర్సరీ నుండి 9వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆర్జి 2 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి వెంకటయ్య ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు అడ్మిషన్లు పొందగోరేవారు వారి యొక్క అడ్మిషన్ల కొరకై దరఖాస్తులను ఈ నెల 25వ తేదీ లోపల పాఠశాలలో సమర్పించవలెనని తెలియజేశారు.అడ్మిషన్ ప్రక్రియ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఆధారంగా జరుగుతుంది అడ్మిషన్ల కొరకై ఆసక్తి గలవారు పూర్తి వివరాల కొరకు పాఠశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించవలసిందిగా పాఠశాల కరస్పాండెంట్ అధికార ప్రతినిధి ఎస్ అనిల్ కుమార్ తెలియజేశారు.

# నూతన కానిస్టేబుళ్లకు టెక్నాలజీపై శిక్షణ

**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, మే, 14 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని పోలీస్ స్టేషన్లలో కొత్తగా నియమితులైన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.కమిషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు వినియోగించే వివిధ సాఫ్ట్‌వేర్‌లు, అప్లికేషన్‌లు మరియు సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణ కొనసాగుతోంది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, కమిషనరేట్ వ్యాప్తంగా కొత్త కానిస్టేబుళ్లకు బేసిక్ ట్రైనింగ్‌లో అందించిన శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు



అందించడానికి టెక్నాలజీపై మరింత పట్టు సాధించేలా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.ఈ శిక్షణలో భాగంగా సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో ఈ-సమన్ల జారీ మరియు అమలు, టీఎస్-కాప్, హెచ్‌ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్ సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక మరియు ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ మరియు అప్లికేషన్‌లపై మూడు రోజుల పాటు శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు. నేరాల ఛేదనలో సాంకేతికతను ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ కార్యాలయ ఇన్‌స్పెక్టర్ జె.సరిలాల్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలపై జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అవగాహన

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 14 :**

మాదకద్రవ్యాల వాడకం ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవుతాయని మరియు వాటిని తప్పనిసరిగా నియంత్రించాల్సిన అవసరం సమాజంలో ఎంతగానో ఉందని శ్రీ పి.శ్రీనివాసరావు గారు, సూపర్‌ఇంటెండెంట్,జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్,జి.రాము గారు, సిఐ, కరీంనగర్ అర్బన్, ఎస్.అశోక్ కుమార్ గారు, సిఐ కరీంనగర్ రూరల్, కే.లక్ష్మణ్ గారు, ఎస్ఐ, మహమ్మద్ ఇషాక్,ఎస్సై,కరీంనగర్ అర్బన్,కే అశోక్ రెడ్డి, కోర్స్ సమన్వయకర్త, డి.ఆనందం గారు, మండల విద్యాధికారి, కొత్తపల్లి, తదితరులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల కేంద్రంగా జిల్లా పరిపాలన అధికారి శ్రీమతి పామెల సత్పతి, ఐఏఎస్, కలెక్టర్ జిల్లా & మెజిస్ట్రేట్,కరీంనగర్ సారధ్యంలో మరియు శ్రీ సిహెచ్.వి.ఎస్. జనార్ధన రావు గారు, జిల్లా విద్యాధికారి మార్గదర్శకమున నిర్వహింపబడుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగి



స్తాయని ముఖ్యంగా మెదడు పైన నాడి వ్యవస్థ పై తీవ్రమైన ప్రభావాన్ని చూపెడతాయని చెప్పారు.శ్వాస సంబంధితమైన ఊపిరితిత్తుల పనితీరు సైతం మందగిస్తుందని,అత్యంత కీలకమైనటువంటి జ్ఞాపకశక్తి క్షీణించడంతో పాటు ఏకాగ్రత లోపించడం ద్వారా వ్యక్తుల యొక్క అభివృద్ధికి మందగిస్తుందని విచారం వ్యక్తం చేశారు.నేడు చాలా మంది విద్యార్థులకు అవగాహన లేమితో మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని ఇది అభివృద్ధికి పెద్ద ఆటంకమని ఈ ఆటంకాన్ని తొలగించేటువంటి బాధ్యత మీదే అని గుర్తు చేస్తూ ఈ కార్యక్రమంలో మీరు నేర్చుకున్నటువంటి విషయాలను తరగతి గదిలో అమలుపరచడమే కాకుండా విద్యార్థులలో చైతన్యం కలిగించాలని మరియు వీటి వాడకం పట్ల కలిగే అటువంటి హానీలను వివరంగా తెలిపి వాటి నుండి దూరం చేయాలని కోరారు.ఎన్నో సంవత్సరాలుగా వీటికి బానిసత్వం జరుగుతుందని మరియు వారి ఆలోచన శైలి కూడా మారుతుందని ఇవన్నీటిని కూడా మార్చాల్సిన బాధ్యత గురువు లేదని పూర్తి చేశారు తరగతి గదుల్లో విద్యార్థులకు నేర్పిన విషయాలు వారి అభివృద్ధి పై తీవ్రమైన ప్రభావం చూపెడుతుందని చెప్పారు. డ్రగ్స్ నియంత్రణ చట్టం 1970 ద్వారా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం ద్వారా కలిగేటువంటి నష్టాలను మరియు తీసుకున్నటువంటి చర్యలను స్పష్టంగా తెలియజేసినట్లయితే వాటి వాడకం నుండి వారు దూరమవుతారని తెలియజేశారు.తల్లిదండ్రుల యొక్క ఆశయాలు విద్యార్థులకు తెలియజేయాలని మరియు విద్యా వ్యవస్థలో వారు ఏర్పరచుకున్న లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రోత్సాహం అందించి ముందంజలో ఉండాలని కోరారు తల్లిదండ్రులు చెప్పిన విషయాలను విద్యార్థులు పట్టించుకోకపోయినా మీరు చెప్పే విషయాలను తప్పనిసరిగా వింటారని మరియు అమలుపరస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం మాదకద్రవ్యాల నివారణకై అనేక చట్టాలను రూపొందించడమే కాకుండా నియామ నిబంధనలు రూపొందిస్తూ అరికట్టుతున్నాయని.ఇటువంటి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా మీరు అన్ని వేళలో ఆపన్నహస్తం అందించి అద్భుత అభివృద్ధి వైపు పయనింపచేయడానికి తోడ్పాటు అందించి చాలా చక్కటి సమాజాన్ని విద్యార్థులకు రూపొందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు సైతం మీరు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ మరియు ప్రభుత్వ టీచర్లు పాల్గొన్నారు.

# జాబ్ మేళా నిరుద్యోగ యువతకు చక్కని అవకాశం : ఆర్.జి-3 జి. యం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతీ యువకులకు చక్కని అవకాశమని సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.బుధవారం జి.యం. కార్యాలయం నందు వివిధ గనులు, విభాగాధిపతులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నిరుద్యోగ యువతీ, యువకుల కోసం సింగరేణి సంస్థ రామగుండం-1, 2, 3 ఏరియాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను గోదావరిఖని పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తేది 18.05.2025, ఆదివారం నాడు ఉదయం 8 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు గల, 7 వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు ఆన్ లైన్లో లేదా ఆఫ్ లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు వందకు పైగా కంపెనీలు పాల్గొని సుమారుగా మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలియజేశారు. తదుపరి రామగుండం-3 ఏరియాలో ఈ వారంలో ప్రారంభించనున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి తగిన



ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజియం పి.శ్రీనివాసులు, ఇంచార్జ ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, పి.రాజారెడ్డి, బి.సుదర్శనం, బి.రాజేంద్ర కుమార్, నాగేశ్వరరావు, సుధాకర్, కళ్యాణ్, సుజిత్, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, శ్యామల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టివేత

**-ట్రైనీ ఎస్ఐ సాయికృష్ణ**



**చురకలు విలేఖరి వీణవంక మే 14 :** వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి పరిసరాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ట్రైనీ ఎస్ఐ సాయికృష్ణ పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఈ సందర్భంగా ట్రైనీ ఎస్ఐ సాయికృష్ణ మాట్లాడుతూ.. "ఇలా చట్టవిరుద్ధంగా ఇసుక తవ్వకం చేసి తరలించడం నేరం. అక్రమ ఇసుక రవాణాలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి చర్యలు పర్యావరణానికి హానికరమైనవే కాకుండా, ప్రభుత్వ నిధులకు కూడా నష్టం కలిగిస్తాయి.ప్రజలు ఇసుక చోరీ వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఎవరైనా ఇలాంటివి చేస్తూ కనిపిస్తే,వారి మీద నేరపూరిత చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.ప్రజలు చట్టాలను గౌరవించి, సహకరించాలని పోలీసులు కోరారు.ఎటువంటి నేరానికి పాల్పడిన వీడియో తీసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.వీరి వెంట సిబ్బంది ఉన్నారు.

## కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ సెంటినరీ కాలనీ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కాటం సత్యం కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ గా నియమించారు. రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆశీస్సులతో కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్ గా రామగిరి మండలం చెందిన కాటం సత్యం బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ఎండోమెంట్ సెక్రటరీ శైలజ రామయ్య ఆదేశాల మేరకు కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ మరియు డైరెక్టర్లను నియమించారు . కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసిన సత్యం కు అవకాశం కల్పించినందుకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్కు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డ బాపన్నకు, గంట వెంకట రమణారెడ్డికి ముత్యాల శ్రీనివాస్ కు మాజీ ఎంపిటిసిలు కింద మహేష్, కొప్పుల గణపతి తో పాట వనం రామచంద్రరావు బర్ల శ్రీనివాస్ సందే పోషం తులసీరామ్ గౌడ్ , తదితరులు హర్షం వ్యక్తం చేశారు.మంత్రి శ్రీధర్ బాబుకు శీను బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుర్ల శ్రీధర్ బాబుకు మరియు శీను బాబులకు కాటం సత్యం ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల జేపసీ కమిటీ ఏర్పాటు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ని ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మట్ట రాజయ్య కళాధర్ రెడ్డి తెలిపారు. అధ్యక్షులుగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు గూడ రమేష్ ,ఈర్ల నరేష్ నరేష్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్, సంయుక్త కార్యదర్శి, సత్తెనపల్లి రాజు, కోశాధికారి కోడెం శ్రీనివాస్, ముఖ్య సలహాదారు బండ సురేష్ కమిటీ సభ్యులు కొడాలి సతీష్ ,కొడాలి రాజశేఖర్ తదితరులను ఎంపిక చేశారు.

# బాధితులలకు అండగా ప్రజా ప్రభుత్వం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 14 :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి కూలిన ఇండ్లను బుధవారం మండల తహశీల్దార్ జయంత్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ పరిశీలించారు. జిల్లెల్ల గ్రామానికి చెందిన ఆకారపు కనకవ్వ భర్త రాజయ్య మెట్ల యాదమ్మ భర్త రంగయ్య బట్టు లక్ష్మీ భర్త బొందయ్య కట్ట అమరేశ్వరి తండ్రి నారాయణ స్వామి ఎర్ర లక్ష్మి భర్త రాజయ్య కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు. తహసిల్దార్ జయంత్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్స్ పార్టీఇంచార్జ్ మహేందర్ రెడ్డి ఆకారపు కనకవ్వ



రాజయ్య కు 5000 రూపాయలు మండల అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ చేతుల మీదగా స్థానిక నాయకులతో కలిసి ఇచ్చారు. తహశీల్దార్ 50 కిలోల బియ్యం అందజేశారు. వీరికి డబుల్ బెడ్రోమ్ ఇల్లు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చెయిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టోని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోజ్ గౌడ్, పబ్బతి బాలకృష్ణ రెడ్డి, మాధవ రెడ్డి, బాలసాని నర్సయ్య గౌడ్, చెట్టి నర్సింలు, తుపాకుల శోభ, తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినెటర్ గడ్డం మధుకర్ చోటు, బీసీ సెల్ అధ్యక్షులు కావాటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు

**-దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాలేశ్వరం) మే 14 :** 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా విచ్చేయు భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం సరస్వతి ఘాట్



వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాతా విగ్రహం, ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని, పుష్కర స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుంటారని, అనంతరం త్రివేణి సంగమంలో మొట్ట మొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదీ హారతిలో పాల్గొంటారని తెలిపారు. మన రాష్ట్రంలో. మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున పుష్కరాలు నిర్వహిస్తున్నా మని జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా భూంపల్లి రాజయ్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భూపల్లి రాజయ్యను కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ గా నియమించారు. రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆశీస్సులతో కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్ గా కమాన్ పూర్ మండలం కేంద్రానికి చెందిన భూంపల్లి రాజయ్య బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ఎండోమెంట్ సెక్రటరీ శైలజ రామయ్య ఆదేశాల మేరకు కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ మరియు డైరెక్టర్లను నియమించారు . కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసిన బొంపల్లి రాజయ్యకు అవకాశం కల్పించినందుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, చింతపండు మధు లల్లు, నగునూరి నరసయ్య మల్యాల మల్లేష్, పెండ్యాల రాజు, చొప్పరి శేఖర్, సాగి శ్రీధర్ రావు, మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు శీను బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భూంపల్లి రాజయ్యకు హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబుకు మరియు శీను బాబులకు భూపతి రాజా ధన్యవాదాలు తెలిపారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేటమే 14 :** ఎల్లారెడ్డిపేట మండలంలో బుధవారం జరిగిన వివిధ వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పధిర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు ఎల్లయ్య యాదవ్ భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు ప్రవీణ్ యాదవ్‌కు సౌమ్యతో జరిగిన వివాహోమహోత్సవంలో పాల్గొని నిండు నూరేళ్లు చిలుకాగోరింకల్లా జీవించాలని వధూవరులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆశీర్వదించారు. ఈ వివాహ మహోత్సవంలో ఏ జి పి వకీల్ సాబ్ పసుల కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, ఏఎం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి డైరెక్టర్లు మెండె శ్రీనివాస్ యాదవ్, గణేష్ నాయక్, శెట్టిపల్లి బాలయ్య పొన్నాల తిరుపతిరెడ్డి , మేడిపల్లి రవీందర్, సూడిది రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు రాములు వంగ మల్లారెడ్డి, బండారి బాల్రెడ్డి , ఎడ్ల రాజ్ కుమార్ శ్రీనివాస్ గౌడ్ ,గంట బుచ్చా గౌడ్, అన్న వేణి రవి యాదవ్ , గండి కోట రవి, ఉల్లి ఏల్లం యాదవ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఫ్రీ స్కూల్ సంసిద్ధత కార్యక్రమం



**చురకలు విలేఖరి,కరీంనగర్ మే 14 :** కోతి రాంపూర్ అంగన్వాడీ సెంటర్ లో ఫ్రీ స్కూల్ సంసిద్ధత కార్యక్రమం ప్రథమ్ ఎన్ జీ ఓ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కోతిరాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో పాఠశాల సంసిద్ధత మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ అర్బన్ సీ డీ పీ వో సబితకుమారి హాజరై మాట్లాడారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా ప్రథమ్ ఎన్ జీ వో వారు అంగన్వాడీ పిల్లలకు ఆటలు, పాటల ద్వారా చదువు కొనే విధానాన్ని ప్రదర్శన ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ విజయ, అంగన్వాడీ టీచర్లు కే శ్యామల, పీ సరిత, ప్రథమ్ ఎన్ జీ వో బాధ్యులు రాజేందర్, ఫ్రీ స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు, కిషోర బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి పుష్కరాల ఉత్సవ కమిటీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాలేశ్వరం భూపాలపల్లి జిల్లా)మే 14 :** మంథని నియోజకవర్గం లోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈనెల 15 నుండి జరిగే సరస్వతి పుష్కరాల కొరకు ఉత్సవ కమిటీని ప్రకటించారు. ఇందులో చైర్మన్ గా అవధానుల మోహన శర్మ, మంచినీళ్ల దుర్గయ్య, జలవంచ సీతారాం, కుంభం పద్మ సుంకరి సీతయ్య, గండేరి సత్యనారాయణ, బి నర్సయ్య, బండారి నర్సింగరావు, మేకల ఓదెలు యాదవ్, ముక్కెర రాజమల్లు గౌడ్, బొంపల్లి రాజయ్య (కమాన్ పూర్) దండ ప్రశాంత్ రెడ్డి, ఓదెల కుమారస్వామి, అడ్డూరి శ్రీధర్ రావు తో పాటు ప్రత్యేక ఆహ్వానితులుగా కాటం సత్యం (రామగిరి మండలం సెంటినరీ కాలనీ) కుమ్మరి అంజయ్య, దొడ్ల అశోక్, శ్యాంసుందర్ దేవర తదితరులను నియమించారు. వీరి నియామకం ఈనెల 13 నుండి 26వ తేదీ వరకు సరస్వతీ పుష్కరాలను ప్రశాంతంగా నిర్వహించడానికి తమ సేవలు అందిస్తారు. కాగా దేవాదాయ కార్యదర్శి శైలజ అయ్యర్ వీరిని అభినందించారు.

## నిత్యావసర సరుకులు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 14 :** మంథని గంగాపురి ఎక్స్ రోడ్ అధితి టౌన్ షిప్ మరియు వి ఆర్ ప్రమోటర్స్, డెవలపర్స్ ఛైర్మన్ కావటి రవి కుమార్ జన్మదిన వేడుకలను పెద్దపల్లి పట్టణం ఆదర్శనగర్ లోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస వృత్తి విద్యా శిక్షణ కేంద్రంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కావటి రవి కుమార్ సహాకారంతో వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు గంగాపురి ఎక్స్ రోడ్ అధితి టౌన్ షిప్ మరియు వి ఆర్ ప్రమోటర్స్, డెవలపర్స్ సెల్స్ మేనేజర్, దార మధు, వి ఆర్ మంథని సైట్ ఇంచార్జ్ మిరలా సురేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గం ఆర్టిఐ రిపోర్టర్ కాశిపేట శ్రీకాంత్, స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస వృత్తి విద్యా శిక్షణకేంద్రం ఇంచార్జ్ దూడపాక సురేష్, ఉపాధ్యాయురాళ్ళు స్వరూప, సౌజన్య,స్రవంతిలు పాల్గొన్నారు.